విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 07, నవంబర్ 2022

## చదువు లేకపోయినా డ్రైవింగ్ లైసెన్స్

విశాలాంధ్ర-డోన్ రూరల్ : చదువు కున్న సర్టిఫికెట్ లేకపోయినా డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చని ఎం వీ ఐ క్రాంతి కుమార్ అన్నారు .రోడ్డు భద్రత నియమాలు తెలిసిన ప్రతి ఒక్క వాహనదారుడు విధి గా లైసెన్స్ పొందవచ్చని తెలిపారు. గతంలో ప్రభుత్వం లైసెన్స్ పొందాలంటే ఎనిమిదవ తరగతి చదివి ఉండాలన్న నిబంధనను తొలగించిందని, అందువలన వాహన డ్రైవర్లు ప్రతి ఒక్కరు లైసెన్స్ ను పొందాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలన్న డిపేటప్పుడు ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఇన్సూరెన్స్ తదితర సదుపాయాలకు దూరం కావాల్సి వస్తుందని అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలనుకునేవారు చిరునామా కొరకు ఆధార్ కార్డు, బ్యాంకు పాసుబుక్, మరియు స్థానిక చిరునామా తెలిపే ఏ ఆధారంతో నైనా డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు ని,ఆర్టీవో కార్యాలయం నందు ఏదైనా అవసరమైతే తనను నేరుగా సంప్రదించి సలహాలు సూచనలు పొందవచ్చుని మధ్య దళారులను నమ్మి వాహనదారులు నష్టపోవద్దని క్రాంతికుమార్ తెలిపారు.

## విలేకరులపై దాడి అమానుషం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం గాంధీచౌక్ కూరగాయ మార్కెట్లో శనివారం రాత్రి విలేఖరి సూర్భాష, కెమెరామెన్ నాగరాజులపై దాడి చేయడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబాఫకృద్దిన్ లు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న విలేఖరులపై దాడులు చేయడం సమంజసం కాదని, ఏమైనా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవాలి గానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని భౌతిక దాడులకు దిగడం మంచి పద్ధతి కాదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా దాడి చేసిన వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.

## చంద్ర పుల్లారెడ్డి 39 వ వర్ధంతిని...
## జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : భారత దేశంలో కమ్యూ నిస్టు పార్టీ నిర్మాణంలో అగ్రగామిగా నిలిచిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 39 వ వర్ధంతిని జయప్రదం చేయా లని సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పట్టణం, కృష్ణాపురం, వెంకటాపురం, అమ లాపురం, శ్రీపతిరావుపేట, ఇంద్రేశ్వరం గ్రామలో ఆటో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ నాయకులు మొదటి తరం నాయకుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నులేని కృషి చేశారన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 39వ వర్ధంతి వేంపెంట గ్రామంలో నిర్వహించడం జరుగు తుందని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల ని ఆయన కోరారు. సిపిఐ నాయకులు ప్రతాప్, శ్రీనివాసులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దర్గాలో బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-బనగానపల్లె : పట్టణంలోని ఆజరత్ సయ్యద్ అహ్మద్ భాషా ఖాద్రి యమని షుత్తారి దర్గా ( ఆంజనేయ స్వామి గుడి దగ్గర ) పీఠాధిపతి అజ్రత్ సయ్యద్ హుస్సేన్ భాష ఖాద్రి మరియు జెండేవాలే సాహెబ్ దర్గా (పెట్రోల్ బంకు ) పీఠాధిపతి హజరత్ ముఫ్తి సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ ఖాద్రి సాహెబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గంధం మరియు ఉరుసు కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పాతెహాలు సమర్పించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అత్తర్ జావిద్ హుస్సేన్, బనగానపల్లె నియోజవర్గం ముస్లిం మైనార్టీ నాయకుడు రాయలసీమ సలాం, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, వార్డ్ మెంబర్ అత్తర్ కలం, అత్తర్ హర్షద్, పట్టణ అధ్యక్షులు డి ఖాసింబాబు, కార్పెంటర్ షబ్బీర్, మురళీమోహన్ రెడ్డి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో వంద శాతం...
## ఉత్తీర్ణతకు కృషి

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: జిల్లాలో వసతి గృహాల్లో పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఈ ఏడాది ఆగస్టు నెల నుండే శిక్షణ తరగతు లు నిర్వహిస్తున్నామని జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి లక్ష్మీదేవి అన్నారు. ఆదివారం ఉయ్యాలవాడ బిసి బాలుర వసతి గృహాన్ని ఆమె సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. రికార్డులను పరిశీలించి ఆమె మాట్లాడుతూ జిల్లాలో 34 వసతి గృహాల్లో 3700 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. ఇందులో భాగంగా 12 కాలేజీ బాలుర, బాలికల వసతిగృహాల్లో 500 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు వెల్లడించారు. హాస్టలను నందనవనంలా తీర్చిదిద్దేందుకు మౌలిక వసతుల కల్పన నిమిత్తం ప్రభుత్వం నాడు నేడు కింద 19 గృహాలు ఎంపిక చేసిందన్నారు. కార్యక్రమంలో వసతిగృహా అధికారి నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## భవనిర్మాణ కార్మికునికి...
## ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-డోన్ : భవన నిర్మాణ కార్మికుడైన రామచంద్రుడు పనిచేస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయ పడినందున ఏఐటియుసి అనుబంధ ఆర్ సి సి వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి డోన్ నియోజకవర్గ అధ్యక్షులు పుల్లయ్య ఆధ్వర్యంలో 5000 రూపాయ లు ఆర్థిక సహాయం అందించారు.ఆదివారము ఏఐటీయూసీ అనుబంధ బిల్డింగ్ ఆర్ సి సి వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. సమావేశంలో తోటి కార్మికుడు ప్రమాదానికి గురైన విషయాన్ని చర్చించి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయిం చుకున్నారు.ఈ సమావేశానికి హాజరైన ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గం అధ్యక్షులు పుల్లయ్య ,ఆర్ సీసీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాబు, షేక్షావలి ,రహిమాన్, సుధాకర్ నాయుడు ,పెద్దరాజు మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధి నుండి లేబర్ కార్యాలయం అధికారులు సహకారం లేకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రమాదం నుండి బయటపడడం కోసం సంక్షేమ నిధుల డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర సంక్షేమ పథకాలకు వాడుకోవడం భవన నిర్మాణ కార్మికులను కడుపు కొట్టడం అన్యాయమని వారు విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవనిర్మాణ కార్మిక సంక్షేమ నిధులను జమ చేసి భవనిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో భవనిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. నిరంజన్ భాష సురేంద్ర వలి భవన నిర్మాణ కార్మిక సంఘ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కూల్చివేతలు
### కక్ష సాధింపులే : భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర-చాగలమర్రి : రాష్ట్రంలో మొత్తం కూల్చి వేతలు, కక్ష సాధింపు, అక్రమ కేసులు పెట్టడం లాంటి చర్యలే ధేయంగా వైకాపా నాయకులు పని చేస్తున్నారని మాజీ మంత్రి, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిలప్రియ ఆరోపించారు. చాగలమర్రి పట్టణ సమీపంలోని కట్టమీద దస్తగిరిస్వామి దర్గాలో ఆదివారం ప్రత్యేక ఫాతెహాలు సమర్పించారు. చాగలమర్రి పట్టణానికి చెందిన మస్తాన్, రసూల్ అనే బాధితులు తమ స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్టడాలు కడుతున్నారని మాజీ మంత్రి ముందు మొరపెట్టు కున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని చోట్ల ఎక్కడ చూ సినా కూల్చివేతలు, అక్రమంగా కేసులు పెట్టడమే జరు గుతున్నాయన్నారు. దీనికి ఉదాహరణే ఆళ్లగడ్డలో ఇటీవల ముఖ్య మంత్రి కార్యక్రమంలో భాగంగా కళాశాల గోడల్ని అడ్డంగా పగుల గొట్టారని, ఇంత వరకు ఆగోడని కట్టించే ఇంకిత జ్ఞానం కూడా ప్రభుత్వానికి లేదన్నారు. తెదేపా మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ బాష టీడీపీ నాయకులు కొలిమి ఉసేన్వలి, కొలిమి షరీఫ్, అలంసాగారి మౌలాలి, హనీఫ్, బషీర్,మాబులాల్, టైలర్ ఖాదర్,జోషఫ్,సుధాకర్ రెడ్డి,రాజేష్,బుడెబై గారి షరీఫ్, పాల్గొన్నారు.

# శ్రీశైలానికి పోటెత్తిన భక్తులు
## పాతాళ గంగలో స్థానాలు చేస్తున్న భక్తులు

విశాలాంధ్ర-శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరోజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీకమాస రెండవ వారాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకొని పవిత్ర పాతాళ గంగలో పుణ్య స్థానాల ఆచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు వేకు జాము నుండి క్యూ లైన్ లో ఉన్నారు. ఆదివారం సెలవు రోజు మరియు సోమవారం పౌర్ణమి కావడంతో శ్రీశైలానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక తమిళనాడు నుండి కూడా అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం చేరుకోవడంతో పురవీధులు అంతా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేయటంతో పాటు అందరికీ కూడా అలంకార దర్శనానికి మాత్రమే అనుమతించడం జరుగుతుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి ప్రత్యేక విధులను కూడా కేటాయించారు భక్తులు క్యూ లైన్ లో వేచి ఉండు సమయంలో భక్తులకు చిన్న పిల్లలకు వృద్ధులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అల్పాహారము మరియు బిస్కెట్లు పాలును ఆలయ సిబ్బంది ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. భక్తులు కార్తీక దీపాలను వెలిగించుకునేందుకు గంగాధర మండపం వద్ద ఆలయ దక్షిణ మాడ వీధిలో ప్రత్యేక ఏర్పాట్లను దేవస్థానం వారు చేశారు.

## రాళ్లదాడి హేయమైనచర్య

విశాలాంధ్ర - నంద్యాల : వైసిపి ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని దీనితో రాష్ట్రంలో వైసీపీ నాయకులకు మతి భ్రమించి దురాగతాలకు, దౌర్జన్యాలకు, పాల్పడుతున్నారని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ టిడిపి నాయకుడు ఏవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. జాతీయ టిడిపి పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నందిగామలో బాదుడే బాదుడు కార్యక్రమం చేపడుతుండగా దుండగులు చంద్రబాబునాయుడు కాన్వాయ్ పై రాళ్ల దాడి చేయడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి అతి త్వరలో పతనం ప్రారంభమవుతుందని తెలిపారు.

## వికలాంగుల విద్యార్థులకు...
## మిఠాయిల పంపిణీ

విశాలాంధ్ర-వెలుగోడు : పట్టణంలో ని క్రాంతి స్కూల్ వికలాంగుల విద్యార్థుల కు ఆదివారం వైఎస్ ఆర్ సిపి నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి తనయుడు కార్తీక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వెలుగోడు వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వెలుగోడు పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేయడం జరిగింది. ఆతర్వాత వెలుగోడు వికలాంగుల స్కూల్లో వికలాం గుల పిల్లలకు ఫలహారాలు పంచడం జరిగింది. ప్రజాసం కల్పయాత్ర నేటికీ ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లాలం రమేష్, వెలుగోడు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ సులేమాన్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వర్ రెడ్డి , అంబాల ప్రభాకర్ రెడ్డి, తిరూపం రెడ్డి ,ఇలియాస్ ఖాన్ ,రామ్మోహన్ రెడ్డి జెడ్పిటిసి తనయుడు షంషీర్ అలీ, వైస్ ఎంపీపీ నసీరుద్దీన్, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన...
## ఎమ్మెల్యే, జడ్ పి చైర్మన్

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోనీ నాయక్ ఫరూక్ భాష,కమార్టే, నూర్ ఏ ఆయిన్, షేక్ కట్ట మహమ్మద్ సులేమాన్ ల వివాహా వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. శాసనసభ్యులు గంగుల భిజెంద్రా రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర భోతుల పాపిరెడ్డి, కర్నూలు నంద్యాల జిల్లాల వ్యాప్తంగా అధిక సంఖ్యలో హాజరైన ప్రజాప్రతినిధులు అధికారులు ప్రముఖులు బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్,మరియు నాయక్ ఫరుక్ బ్రదర్స్ ప్రత్యేక ఆహ్వానం పలికారు.

## మద్యం దుకాణాలను తనిఖీ చేసిన...
## ప్రొహిబిషన్ జిల్లా అధికారి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : ప్రభుత్వం నిర్వహిస్తున్న మద్యం దుకాణాలను విజయవాడ కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని దుకాణాలను తనిఖీ చేసినట్లు నంద్యాల జిల్లా మధ్య నిషేధ అధికారి మరియు ఆబ్కారీ శాఖ అధికారి రవికుమార్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం మండలంలోని కానాల గ్రామ సమీపంలో ఉన్న మద్యం దుకాణంలో తనిఖీ చేసి స్టాకు ఎంత ఉంది షాపులో పనిచేస్తున్న సూపర్వైజర్ ను సేల్స్ మెన్నును అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల పరిధిలోని ఐలూరు గ్రామంలో బార్ లో తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మద్యం షాపులు, బార్లు సరైన సమయానికి ఓపెన్ చేసి ప్రభుత్వం అనుమతించిన సమయంలోనే బంధు చేయాలని ఆయన తెలియజేశారు. కాగా మద్యం దుకాణంలో పనిచేసే వారు మాత్రమే షాపులో ఉండాలని ఇతరులను షాపులోనికి అనుమతించరాదని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం సేల్స్ మెన్స్ కు సూపర్వైజర్లకు తగిన సలహాలు సూచనలు ప్రభుత్వ నియమ నిబంధనలు గురించి సంపూర్ణంగా వివరించారు. ఈయన వెంట సీఐ కృష్ణమోహన్, ఎస్సై సందీప్ యాదవ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ సేవలపై...
## గిరిజనులకు అవగాహన

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: చెంచు గిరిజనులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం జరిగిందని ఏడవ అదనపు జిల్లా జడ్జి భూపాల్ రెడ్డి, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి వెంకట నాగ శ్రీనివాసరావు, ఆత్మకూరు సీనియర్ జూనియర్ సివిల్ జడ్జిలు వెంకటేశ్వరరావు, రఘునాద్ లు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని భైర్లుటి గిరిజన ఆశ్రమ పాఠశాల యందు నాయ సేవలపై శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంచు గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెంచు గిరిజనుల నుంచి వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలపై 1371 వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు మిషన్స్, వీలు చైర్, చేతి కర్ర, స్టాండు, అందించారు. గిరిజన విద్యార్థులకు దుప్పట్లు, ప్లేట్లు, పెట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దాసు, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఉషనయ్య, ఐటీడీఏ ఏపీవో మురళీధర్, గుండాల నాయక్, సీఐ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసిల్దార్ సాయి విశ్వతేజ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరిరాజు, మండల అధికారులు, న్యాయవాదుల పాల్గొన్నారు.

## కర్నూలు హైకోర్టు-డోన్ లో మైనింగ్ కళాశాల
### నూతన నంద్యాల జిల్లాను అభివృద్ధి చేయాలి - రౌండ్ టేబుల్ సమావేశం వక్తలు

విశాలాంధ్ర-డోన్ : కర్నూలు జిల్లాలో హైకోర్టు,డోన్ లో మైనింగ్ కళాశాల ఏర్పాటు, నూతనంగా ఏర్పాటైన నంద్యాల జిల్లా సమగ్రాభి వృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వక్తలు అన్నారు.ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం డోన్ పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్లో నంద్యాల జిల్లా ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి సూర్యప్రతాప్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం సందర్భంగా ఎస్టీయూ రాష్ట్ర నాయకులు రమణ,యూటీఫ్ నాయకులు సుబ్బారెడ్డి, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ప్రభాకర్, పట్టణ కార్యదర్శి నారాయణ,ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు,సర్పంచ్ రవి మోహన్, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి రానథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ వాసులకు హైకోర్టు అనే నిదానం ఆత్మగౌరవం లాంటిదని హైకోర్టు రావడం వలన ఎంతోమందికి నిరుద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. డోన్ లో మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. డోన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలంటే ప్రజలందరిలో చైతన్యం తీసుకొని రావాలని ఉద్యమాలతోనే ఈ ప్రభుత్వాల విధివి ధానాలకు పోరాటాలతోనే బుద్ధి చెప్పగలమని వారు తెలిపారు. ఎస్టీయూ నాయకులు, భాస్కర్, విశ్వనాథ్, యూటీఫ్ నాయకులు రామ్మూర్తి, నాయకులు, బార్ అసోసియేషన్ నాయకులు హుస్సే న్ ,సుంకన్న ,లోక్నాథ్ రావు, నాయకులు, దివాకర్ మనోజ్ తదితరి విద్యార్థులు పాల్గొన్నారు...

## సారా కేసుల్లో పట్టుబడ్డ వాహనాలు వేలంపాట

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మద్యం, నాటుసారా కేసుల్లో పట్టుబడిన వాహనాలకు నేడు (సోమవారం) ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ వద్ద వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు డిఎస్పి వెంకటరామయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బైకులు 61, ఆటోలు 3, కార్లు మూడు, మొత్తం 67 వాహనాలకు వేలంపాటలు నిర్వహిస్తున్నామని, గెలుపొంది వాహనం దక్కించుకున్న వ్యక్తులు పాడిన వేలం పాట సొమ్ముతోపాటు జీఎస్టీ కూడా చెల్లించవలసి ఉంటుందని సిఐ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ : రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బీజేంద్రారెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని మాయలూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి జమ చేస్తున్నారన్నారు. సీఎం ప్రజలకు చేస్తున్న సేవలను ప్రతిపక్ష పార్టీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నంద్యాల మాజీ కౌన్సిలర్ దేశం సుధాకర్ రెడ్డి, మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సాయిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ పోచ వెంకటరెడ్డి, పల్లె మహేశ్వర్ రెడ్డి, సర్పంచులు పల్లె గురు ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, మాజీ గ్రామ సర్పంచులు అరికట్ల శివరామకృష్ణారెడ్డి, చెన్నూరు భాస్కర్ రెడ్డి, తరిగోపుల ప్రసాద్ రెడ్డి, రైతు సలహా మండలి చైర్మన్ పోచ రాధాకృష్ణారెడ్డి, నాయకులు ఎర్రి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మలూరు దస్తగిరిరెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## గిరిజనుల హక్కుల కోసం...
## ప్రాణ త్యాగానికైనా సిద్ధం

### - గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ - నంద్యాలలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర - నంద్యాల : అట్టడుగున ఉన్న గిరిజనుల కోసం, గిరిజన హక్కుల కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడతామని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్ ధ్వజమెత్తారు. బోయ, బెంతు ఒరియా కులాలను గిరిజనులో కలపవద్దని, జీవో నెంబర్ 52 ను రద్దు చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య, విద్యార్థి సమాఖ్య, బంజారా ధర్మసేన ఆధ్వర్యంలో నంద్యాలలో భారీ ర్యాలీ చేపట్టారు. గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ నాయకత్వంలో వివిధ తండాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు మహిళలు యువకులు పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని స్థానిక మునిసిపల్ ఆఫీస్ నుండి సంజీవనగర్ గేట్ మీదుగా శ్రీనివాస సెంటర్ వరకు బంజారా వేషధారణ, సంప్రదాయాల దుస్తులు ధరించి మహిళలు భారీ ర్యాలీ చేపట్టారు. 52 జీవోను రద్దు చేయాలంటూ నినాదాలతో ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాజారాం నాయక్, రవి నాయక్ బాలు నాయక్, రవీంద్ర నాయకులు మాట్లాడుతూ వాల్మీకి, బోయ, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం జీవో 52ను విడుదల చేసిందన్నారు. వీరిని ఎస్టిలో చేర్చితే 32 లక్షల మంది గిరిజన జాతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడవి తల్లిని నమ్ముకున్న గిరిజన జాతి బిడ్డలకు ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీపిఎస్ గౌరవ అధ్యక్షుడు శంకర్ నాయక్, ఉపాధ్యక్షుడు మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి రోజులు
## దగ్గర పడ్డాయ్ : సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : పట్టణంలోని 9 వ వార్డులోని హనుమాన్ నగర్ లో ఆదివారం స్థానిక టీడీపీ కార్యకర్తల అధ్యక్షతన బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డోన్ టీడీపీ ఇంచార్జి ధర్మారం సుబ్బా రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంఅధిక ధరలతో ప్రజల జీవన విధానాలను సతమతం చేస్తోందని, ప్రజలు రాబోయే ఎన్నికల్లో విజ్ఞతతో ఓటేసి చంద్రబాబు నాయకత్వాన్ని గెలిపిస్తే రాష్ట్ర రూపురేఖలు మరిపోతాయని, లేకుండా వైసీపీ ప్రభుత్వం గుండాలతో అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుస్తోందని ఆయన తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలలో ఒక్కటే అమలు చేయకపోగా,నవ రత్నాల పేరుతో దోచుకోవడమే పనిగా పెట్టుకొందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో,యువ నాయకులు గౌతమ్ రెడ్డి, కౌన్సిలర్స్ రామ గోపాల్,రామ మూర్తి,మధు,అంజి,పట్టణ కార్యదర్శి షేక్షావలి,ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్,తిరుమలేష్ చౌదరి,మేకల నాగరాజు,లోకేష్ గౌడ్,ఉన్నం చంద్ర శేఖర్,రామకృష్ణ,మురళీకృష్ణ గౌడ్,ఎం.నాగేశ్వర రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ,గిరిజన జిల్లా నాయకులు పులి,అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేసిన ఘనత జగన్‌దే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రతిపక్ష నాయకు నిగా ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప పాదయాత్ర ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గంగుల పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సింగం వెంకటేశ్వర్ రెడ్డి, దాల్ మిల్ గఫూర్, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, కౌన్సిలర్ వరాలమ్మ, నజీర్, రంగేశ్వర్ రెడ్డి, శివనాగిరెడ్డి, సిరివెళ్ల మాజీ జెడ్పిటిసి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపాతో అన్ని వర్గాలకు అన్యాయం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. ఆదివా రం మండలంలోని బెలుం గ్రామం నందు ఆయ న ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్ర మాన్ని నిర్వహించారు.అంతకుముందు మాజీ ఎమ్మెల్యే బీసీకి నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సభలో బీసీ మాట్లాడుతూ వైకాపా ఆధ్వర్యంలోరాష్ట్రం నందు రాక్షస పాలన సాగుతుందని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం నాపరాతి పరిశ్రమపై విపరీతమైన పన్నులను విధించి నాశనం చేశారని అన్నారు.బందర్లపల్లి రాయల్టీ చెక్పోస్ట్ ఎత్తేస్తామని ఎన్నికల్లోమాట ఇచ్చిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నేడు అక్కడ పెర్మనెంట్ బిల్డింగ్ కట్టించి మాటతప్పి మడమతిప్పిన నాయకుడిగా కీర్తి పొందారన్నారు. వారం రోజుల కిందట ఒక వైసీపీ సామాన్య కార్యకర్త సంతకాల కోసం కొలిమి గుండ్ల మండల తాసిల్దార్ ను బెదిరించి కాళ్లు ఇరుక్కొట్టి జడ్పీ చైర్మన్ దగ్గరికి ఇడ్చికేళ్తానని హెచ్చరించడం ఘటనలు వైకాపా పాలనకు నిదర్శనంగా నిలుస్తున్నా యన్నారు. టిడిపి అధికారంలో ఉండి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజవర్గాని అన్ని విధాలుగాఅభివృద్ధి చేశానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మూలె రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నంద్యాల రమేస్వర్ రెడ్డి. అవుకు మండల నాయకుడు కాట్ రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఐ వి పకీరారెడ్డి, పోతిరెడ్డి రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ బంగి హుస్సేనయ్య, మైనార్టీ నాయకుడు అత్తర్ జావిద్ హుస్సేన్, వి ఆర్ లక్ష్మిరెడ్డి, హుస్సేన్ రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, నంద్యాల ప్రసాద్,ఇటికాల శివారెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, బంధార్ల పల్లి కళ్యాణ్ రెడ్డి,గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 07, నవంబర్ 2022


## ఉద్యోగాలు ఇవ్వాలని ఆర్థిక మంత్రి బుగ్గనకు...
# ఏఐటీయూసీ వినతి

**విశాలాంధ్ర-కర్నూలు** : కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులను అన్యాయంగా 107 మందిని తొలగించారని తొలగించిన కార్మికుల విధుల్లోకి తీసుకోవాలని గత రెండు వందల పది రోజులుగా కార్మికుల నిరాహార దీక్షలు చేస్తున్నారని కనుక తొలగించిన కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప నగర కార్యదర్శి చంద్రశేఖర్ ,ఖాదర్ బాషా భార్గవ్ లు నేడు బేతంచర్ల లో మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ మనప్ప మాట్లాడుతూ ఏడు నెలలుగా ఉద్యోగాలు కోల్పోయినటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి కుటుంబాల వీధిన పడ్డాయని కుటుంబాల ,పోషణకు అనేక ఇబ్బందులు పడుతున్నారని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కలెక్టర్ గారు వేసినటువంటి రిపోర్ట్ లో కూడా 20 సంవత్సరాలు పని చేసిన ఉద్యోగులను తీసివేయడం వలన వారు ఇతర ఉద్యోగాలు పోవడానికి ఉద్యోగ పరిమితి చాలామందికి దాటిపోయిందని కనుక మానవతా దృక్పథంతో వారి ఉద్యోగాలు వారికి ఇవ్వాలని రిపోర్టులో పొందుపరిచారని అయినప్పటికీ వీరి సమస్య పరిష్కారం కాకపోవ డం చాలా విచారకరమని వారన్నారు.ఈ సందర్భ ంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ వీరికి ఉద్యోగాలు ఇచ్చేం దు కు కలెక్టర్కి నేను చెప్పానని ,మళ్లీ కలెక్టర్ కి వీరి ఉద్యోగాలు ఇవ్వాలని చెప్తానని మంత్రి గ హామీ ఇవ్వడం జరిగింది.

## హక్కులకై 25న చలో ఢిల్లీ

**విశాలాంధ్ర - గోనెగండ్ల :** విద్యారంగ సమస్యలు పరిష్కరిం చాలని,జాతీయ నూతన విద్యవి ధానాన్ని రద్దు చేయాలని,దేశంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఏఐఎస్ ఎఫ్, నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, జిల్లా సహాయకార్యదర్శి విజేంద్ర, తాలుకా అధ్యక్షుడు మునిస్వామి లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్ట ప్రకారం మన రాష్ట్రంలో 11 జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలో ప్రారంభించినప్పటికి నిధులు కేటాయించకపోవడం వలన అవి మొండి గోడలకే పరిమితమయ్యాయి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మూడు 3,4,5 తరగతులను హై స్కూల్స్ లలో విలీనం చేయడం వలన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేక డ్రాప్ అవుట్ అవుతున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వసతి దీవెన, విద్యా దీవెన, స్కాలర్షిప్ రెయిన్బర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఈ నెల 25 న ఢిల్లీలో జరిగే చలో పార్లమెంట్ మార్చ్ లో విద్యార్థి,యువజన లోకం, పెద్ద ఎత్తున పాల్గొని ఈ మహా ధర్నా లో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి జలీల్ భాష, హర్ష, కాసింవలి, ముజీఫ్, పాల్గొన్నారు.

# డిపో మేనేజర్‌కు ఘనసన్మానం
## బస్సు సర్వీసులు నడపాలని గ్రామస్థుల వినతి

విశాలాంధ్ర-హొళగుంద : హొళగుంద ఎల్లార్తి గ్రామాలకు కొత్త బస్సులు నడపడానికి చర్యలు తీసుకుంటామని బళ్ళారి కేఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మణ్ అన్నారు.హొళగుంద ఎల్లార్తి గ్రామాల రోడ్లను ఆదివారం ఆయన పరిశీలించారు. గ్రామాలకు కొత్త బస్సులు నడపాలంటూ ప్రజలు మేనేజర్ లక్ష్మణులకు వినతి పత్రాన్ని సమర్పించారు. డిపో మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వెంటనే రోడ్డు మొరమత్తు చేస్తే బస్సులు నడపతామని అన్నారు. కొత్త బస్సులు నడపడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదించామని అన్నారు.హొళగుంద మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలోబళ్ళారి సిరుగుప్ప కంపెనీ హొస్పేట్ తదితర ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారని సరైన సమయానికి బస్సులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నార ని గ్రామస్తులు ఫిర్యాదించారు. హొళగుంద ఎల్లార్తిలో డిపో మేనేజర్ ను ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా ఉపాధ్యాయుడు పోతురాజు వైకాపా నాయకులు ఎస్కే గిరి దరగప్ప మంజు రాము శంకరి ఆర్టీసీ సిబ్బంది రియాజ్ చంద్రశేఖర్ ఆచారి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల్లో గంధరగోళం

**విశాలాంధ్ర-కర్నూల్ సిటీ :** ఉద్యోగులు పెన్షనర్లు మొదలు దినసరి వేతనం తో పనిచేసే వారితోపాటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారి సమ స్యలు ఆర్థికపరమైన ప్రయోజనాలు గురించి ఎవరికి చెప్పాలి, ఎవరి ద్వారా పరిష్కారం అవుతాయో తెలియని అయో మయ పరిస్థితిలోకి నెట్టబడ్డారని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం కర్నూల్ సునయన ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రథమ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు బండి శ్రీధర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రాష్ట్ర కార్యదర్శి ఆస్కార్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రాజు,కర్నూలు జిల్లా కార్యదర్శి వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి,నంద్యాల జిల్లా అధ్యక్షులు నరసింహులు, నంద్యాల జిల్లా కార్యదర్శినాగేంద్రప్ప పాల్గొన్నారు. కేఆర్ సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఉద్యోగుల సంఘం నాయకులు రూపేష్ కుమార్,చిన్న కృష్ణ పాల్గొన్నారు.

## ఈరన్న స్వామికి విరాళం

విశాలాంధ్ర-కౌతాళం :జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా వెలుగొందుతున్న శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి కి కర్ణాటక భక్తులు విరాళం అందజేసినట్లు దేవాలయ అధికారులు తెలిపారు. కర్ణాటక ప్రాంతంలోని మాన్వి పట్టణానికి చెందిన నిర్మల, భాను ప్రకాష్ శెట్టి దంపతులు ఆదివారం పుణ్యక్షేత్రానికి తరలివచ్చారు. అనంతరం1,11,000 రూపాయల నగదును విరాళంగా అధికారులకు అందజేశారు. దేవాలయ అధికారులు దాతలను ప్రత్యేక దర్శనం ,పూజలు చేసి అనంతరం స్వామి వారి శేష వస్త్రాలు, జ్ఞాపికాను అందజేశారు.

## మొండికేస్తున్న ఆర్టీసీ బస్సులు

విశాలాంధ్ర-హొళగుంద : మండలానికి నడిచే బస్సులు మొండికేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ముద్దత మాగి నుండి ఆదోనికి వెళ్లే బస్సు మార్గమధ్యంలో మొండికేసింది దీనితో ప్రజలు ప్రయాణికులు బస్సు ను ఆదివారం దొబ్బారు బస్సులు ఎక్కడిపోతే అక్కడే ఆగిపోవడం వల్ల గమ్యస్థానాలకు చేరులేక పోతున్నామని ప్రజలు ఆరోపించారు కండిషన్ లేని బస్సులు వల్ల ప్రయాణం కష్టంగా మారిందని ప్రజలు వాపోయారు డిపో మేనేజర్ చర్యలు తీసుకుని కండిషన్ ఉన్న బస్సులు నడపాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : ఎస్టీయూ,యూటీఎఫ్,రూటా, ప్రజాసంఘాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందామంటూ ఆదివారం స్థానిక మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీయు ఆదోని సమితి పిలుపునిచ్చింది.కత్తి నరసింహారెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా,పోతుల నాగరాజును పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలపడం జరుగుతుందని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వీరచంద్ర యాదవ్, కృష్ణమూర్తి లోక్య నాయక్ గాదిలింగప్ప సునీల్ రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శ్రీనివాసులు సుంకన్న రామంజి సుధాకర్ గిరిబాబు ప్రజాసంఘాల నాయకులు శేషాపని,ఈరన్న,లక్ష్మన్న, శ్రీరాములు గౌడ్,శ్రీను పాల్గొన్నారు.

## నేడు సచివాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : అధిక వర్షాలతో నాసిరకమైన నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలంటూ సిపిఐ రైతు సంఘం జిల్లా సమితి పిలుపులో భాగంగా నేడు సచివాలయాల ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రైతులు సానుభూతిపరులు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పడిపూజకు అనుమతి ఇవ్వాలి

విశాలాంధ్ర-హొళగుంద : భీమవరంలోని అయ్యప్ప స్వామి గుడిలో 28 సంవత్స రాల నుండి పడిపూజ జరుగుతుందని అయ్యప్ప భక్తులు మంజునాథ్ మల్లీ ప్రతాప్ ఆదివారం తెలిపారు .అయ్యప్ప గుడిలో పడిపూజ నిర్వహిం చరాదు అంటూ పోలీసులు అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్యగా అభ వర్ణించారు దేవస్థానాలపై పోలీసుల జులుం సహించరానిదని అన్నారు పడిపూజ కోసం పోలీసులు అనుమతి ఇవ్వాలని అయ్యప్ప స్వామి భక్తులు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోంది : కోట్ల

విశాలాంధ్ర-గోనెగండ్ల : రాష్ట్రంలో రౌడీ రాజ్యం నడుస్తోందని, అరాచక పాలనకు పరాకాష్టగా మారిందని మాజీ కేంద్రమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం మధ్యాహ్నం గోనెగండ్ల మండలం పెద్ద నేలటూరు గ్రామంలో శ్రీ శ్రీ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వర్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కర్నూలు పార్లమెంటరీ తెలుగ ుదేశం పార్టీ అధికార ప్రతినిధి కనకవీటి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో... గ్రామ ప్రజలు, టిడిపి కార్యకర్తలు పెద్దాయన కోట్లను ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై నందిగామలో జరిగిన దాడి జగన్ ప్రభుత్వ దుర్మార్గాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజా ఆదరణను చూసి ఓర్వలేకే రాళ్లతో దాడి చేయించారని ఆరోపించారు. తమ రాజకీయ జీవితంలో... ఎందరో ముఖ్యమంత్రులను చూశామని ఇలాంటి రాక్షస ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదన్నారు. కోడుమూరు టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, హేమాద్రి రెడ్డి,కోట్ల కవితమ్మ, సి.బి.లత, సర్పంచ్ భాగ్య రత్నమ్మ, ఎమ్మిగనూరు టిడిపి నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, జి. అల్తాఫ్, అడ్వకేట్ కే.టీ. మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ హరి ప్రసాద్ రెడ్డి, బూదురు రాఘవేంద్ర రెడ్డి, గోనెగండ్ల మండల టిడిపి నాయకులు ప్రభాకర్ నాయుడు, గోనెగండ్ల సర్పంచ్ హైమావతి, అల్వాల సర్పంచ్ డాక్టర్ బాషా,కులుమాల సర్పంచ్ బుడ్డన్న, గోనెగండ్ల మాజీ సర్పంచ్ రంగముని, గంజహళ్లి పెద్ద లక్ష్మన్న, బాబు నాయుడు, యూనుస్, చిన్న నేలటూరు నాగన్నకైరవాడి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

### పూజారి శశిధర్ హత్యా నిందితులను...
## కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : పూజారి శశిధర్ ను పాశవికంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య, బ్రాహ్మణ అన్య క్రాంతుల ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్ సముద్రాల హనుమంతరావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక బ్రాహ్మణ సంక్షేమ సంఘ సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో అనంతపురం జిల్లా మడకశిర మండలం హేమావతి గ్రామానికి చెందిన పూజారి శశిధర్ హత్యను ఆయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణ పురోహితులపై దాడులు, హత్యలు జరగడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఆరుగురు పూజారులను హతమార్చారన్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ధర్మకర్తల ఆధిపత్యం ధోరణి పెరిగిపోవడంతోనే పురోహితులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయన్నారు. కొన్నిచోట్ల అన్యమతస్తులు ధర్మకర్తలుగా నియామకం కావడం కూడా పూజారులపై దాడులు జరగటానికి కారణం కావొచ్చని తెలిపారు. వాళ్లకు దేవుడుకి చేసే కైంకరాల గురించి ఏమీ సరియైన అవగాహన లేకపోవడంతో పాటు , ధర్మకర్త ఇంటికి ప్రసాదాలు పంపకున్న, దేవుడికు వచ్చే పట్టు వస్త్రాలు ఇవ్వకున్నా పూజారిపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ అధికారుల మెతకవైఖరి కారణంగా పూజారులపై ఎప్పుడూ లేనివిధంగా దాడులు జరుగుతున్నాయన్నారు.కొంతమంది ప్రొఫెసర్ల బ్రాహ్మణులను విమర్శిస్తేనో, చులకనగా మాట్లాడితేనో మంచి పేరు వస్తుందని అనుకుంటే అది వారి మూర?త్వమేనన్నారు. ఇకనైనాబ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, హత్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సంకల్ప యాత్రకు ఐదేళ్లు

విశాలాంధ్ర-ఆస్పరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రకు ఆదివారంతో సరిగ్గా ఐదేళ్లు పూర్తయ్యాయని వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జననేత వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్రకు నవంబర్ 6వతేదీతో ఐదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, జెడ్పీటీసి దొరబాబ, సింగిల్ విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్, సీఈఓ అశోక్ నాయుడు, కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, వైకాపా నాయకులు నరసప్ప, తిమ్మప్ప, రంగన్న, శివ, శ్రీరాములు, బాలరాజు, అంజి, గోవిందు, వీరేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్...
## అమల్లోకి తీసుకురావాలి

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నవంబర్ 25న పార్లమెంట్ మార్చ్ ని జయప్రదం చేయాలని అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు ఉపాధ్యక్షుడు పాలకొమ్మ రాజీవ్ పిలుపునిచ్చారు స్థానిక సిపిఐ పార్టీ ఆఫీసు నందు ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని నిలుపుదల చేయాలని దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నవంబర్ 25న చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి సమీముల్లా ఏఐవైఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు నరసింహులు గౌడ్ యాకోబు,రాజు,మహమ్మద్,కైఫు నరసింహులు పాల్గొన్నారు.

## ఏపియుడబ్ల్యుజే నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పెద్దకడబూరు : ఏపీయూడబ్ల్యూజే పెద్దకడబూరు మండల నూతన కమిటీని ఆదివారం ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ భాష, జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపియుడబ్యుజే మండల గౌరవ అధ్యక్షులుగా గురుస్వామి, అధ్యక్షులుగా బొగ్గుల సోమన్న, ప్రధాన కార్యదర్శిగా రామన్న, ఉపాధ్యక్షులుగా మల్లికార్జున, కృష్ణ మూర్తి, సహాయ కార్యదర్శులుగా ఏలియస్, లింగమూర్తి, కోశాధికారిగా ఎం సి.నారాయణ,కార్యవర్గ సభ్యులుగా ఈరన్న, పుల్లయ్య, భీమన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జయరాజు, గోవిందు, శ్రీరాములు పాల్గొన్నారు.

## ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని కుంకనూరు గ్రామంలోదస్తగిరి స్వాముల 5వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలకు ఆదివారం ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు హాజరై స్వామివారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఆయనకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ దస్తగిరి స్వామి దర్గాను దర్శించుకోవడం ఎంతో పుణ్యం అన్నారు. ఉర్సు సందర్భంగా గ్రామ ఆడపడుచులు, బంధుమిత్రులు పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిట్టు వైఎస్సార్సీపీ మండల నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, ఎంపీటీసీ ఉష రాణి, సర్పంచ్ భర్త గోల్ల రామంజినీయులు కుంకనూరు వైఎస్సార్సీపీ నాయకులు మల్లిరెడ్డి, తలారి రంగన్న, రామప్ప, పరమేష్, వెంకటాపురం రామాంజనేయులు, కిషోర్,రాజు, జగదీష్ పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-నందవరం : ఎస్ఐ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ధర్మాపురం టోల్గేట్ సమీపంలోవాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు తప్పక హెల్మెంట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉండాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు పెండింగ్‌నున్న ఈ చలనాలను వెంటనే చెల్లించాలని సూచించారు. ఏఎస్ఐ ఆనంద్, పోలీస్‌లు రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మనిషి జగన్

విశాలాంధ్ర-హొళగుంద : రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రజాసంకల్పయాత్ర చేపట్టి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం వైకాపా మండల కన్వీనర్ షఫీ ఉల్లా ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసామాట్లాడుతూ వైయస్ జగన్ 341 రోజుల్లో 3648 కిలోమీటర్ల ప్రజాసంకల్పయాత్ర చేపట్టి ప్రజల మనిషిగా జగన్ నిలిచారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. రైతులకు వృద్ధులకు మహిళలకు విద్యార్థులకు గర్భిణీలకు తో పాటు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేను విన్నాను నేను ఉన్నాను అంటూ అండంగా నిలిచారని అన్నారు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరుల ఆధ్వర్యంలో మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు శేషప్ప ఎస్కే గిరి రంగప్ప చాకలి లక్ష్మన్న పాల్గొన్నారు.

# వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తా : పి.రామచంద్రయ్య

**విశాలాంధ్ర-పత్తికొండ:** వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య తెలిపారు. విజయవాడలో మూడు రోజులు పాటు జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశాలలో పత్తికొండకు చెందిన పి.రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక చదువుల రామయ్య భవనం లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్,ప్రజా సంఘాల నాయకులు రామచంద్రయ్యను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సాయంత్రం స్థానిక చదువుల రామయ్య భవనం నుండి నాలుగు స్తంభాల వరకు పట్టణ పురవీధుల గుండా బాణసంచా పేలుస్తూ,డప్పుల వాయిద్యాలతో భారీ ఊరేగింపు చేపట్టడం జరిగింది. ఈ సంద ర్భంగా భారీ గజమాల తో పార్టీ శ్రేణులు రామచంద్రయ్యను సత్కరిం చారు. పి.రామచంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో గత 50 సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, సాగు, త్రాగునీరు సాధనకై చదువుల రామయ్య నాయకత్వంలో ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టి, పంట పొలాలకు సాగునీరు అందించాలని అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందని తెలిపా రు.వెనకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి, జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో పేద ప్రజల పక్షాన, వ్యవసాయ కూలీలు, రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిన ఫలితంగానే తనకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గంలో చోటు దక్కిందని, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, ప్రజలలో వామపక్ష భావజాలాన్ని విస్తృతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. తుగ్గలి మండల సిపిఐ కార్యదర్శి సుల్తాన్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్,కృష్ణయ్య,ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు కారన్న,పెద్ద ఈరన్న,సిపిఐ ప్రజాసంఘాల నాయకులు గురుదాస్, రంగన్న, నెట్టికంటయ్య,పులికొండ,ఏం.కే.సుంకన్న పాల్గొన్నారు.

**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా పి.రామచంద్రయ్య ఎన్నిక పట్ల హర్షం**

**విశాలాంధ్ర-ఎమ్మిగనూరు** : విజయవాడలో ఈ నెల 3 తేదీ 5 తేదీల జరిగిన సిపిఐ సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో కర్నూలు జిల్లా సిపిఐ సీనియర్ నాయకులు పి.రామచంద్రయ్య ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల సిపిఐ ఎమ్మిగనూరు పట్టణ సమితి నుంచి హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులలో ఒకరైన పి. రామచంద్రయ్య కర్నూలు జిల్లా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం విశేష పోరాటాలు నిర్వహించడం జరిగి ంది, ప్రధానంగా రెండు పర్యాయాలు జిల్లా కార్యదర్శిగా పనిచే స్తూ, పార్టీని ముందుకు తీసుకెళ్లడం జరిగిందని, ముఖ్యంగా ఆయన జిల్లా కార్యదర్శి పని చేస్తున్న సమయంలో ఫ్యాక్షన్ కోరల నుంచి పార్టీని,పార్టీ కార్యకర్తలను పాడుకోవడంలో తీవ్రంగా కృషి చేయడం జరిగిందని జిల్లాలో ఉన్న చాలా గ్రామాలలో ఫ్యాక్షన్ తో ప్రజలు చంపుకుంటున్న రోజులలో ఫ్యాక్షన్ జోలికి వెళ్లకుండా ప్రజలను చైతన్యం చేసి,ఉద్యమాల బాట పట్టించడం జరిగిందని తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పార్టీ ప్రజా సంఘాల నాయ కులు బాలరాజు,సమీవుల్లా, చిన్నన్న,సత్తన్న, తిమ్మాగురుడు, విజయేం ద్ర,రాజీవ్,కెసి జబ్బర్,మల్లికార్జున గౌడ్,వీరేష్,బజారి, మల్కనగౌడ్, తెలిపారు.

**రామచంద్రయ్య ఎంపిక పట్ల హర్షం**

**విశాలాంధ్ర-మద్దికెర:** సీపీఐ సీనియర్ నాయకులు పి.రామచంద్రయ్య సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎంపిక కావడం పట్ల మండలం సిపిఐ మండల కార్యదర్శి నాగరాజు కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హనుమప్ప హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దికెర మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన రామచంద్రయ్య నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ అంచలంచెలుగా పార్టీలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవడం మా మండల వాసిగా మేము పార్టీకి కృతజ్ఞతలు,ఆయనకు అభినందనలు తెలుపుతున్నామన్నారు.ఈ

సమావేశంలో సిపిఐ నాయకులు పాపన్న,కోదండ రాముడు,వీరాంజనేయులు,పెరవలి నెట్టికంటయ్య,సుధాకర్,బసన్న పాల్గొన్నారు.